## హైదరాబాద్ రియల్టీ ఢమాల్!

36% సేల్స్ డౌన్ అని తేల్చిన 'ప్రాప్‌టైగర్'

కుప్పకూలుతున్న 'రియల్' ఆశల సౌధాలు

నిజాలు వెల్లడిస్తున్న పలు అధ్యయనాలు

ప్రభుత్వ విధానాలతోనే అగమ్యగోచరం › 3





మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



నిపుణ

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



శుక్రవారం FRIDAY 17.1.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 222 ‖ వెల (Price) రూ.6.50 | చవితి

శుక్రవారం, సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 6-03. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత ఋతువు పుష్య మాసం కృష్ణ పక్షం తిథి: చవితి తెల్లవారుజామున 5-30 వరకు. నక్షత్రం: మఖ పగలు 12-44 వరకు, తదుపరి పూర్వఫల్గుణి. వర్జ్యం: రాత్రి 9-26 నుంచి రాత్రి 11-11 వరకు. రాహుకాలం: ఉదయం 11-02 నుంచి పగలు 12-26 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 9-04 నుంచి ఉదయం 9-49 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-48 నుంచి పగలు 1-33 వరకు. అమృతకాలం: ఉదయం 10-11 నుంచి ఉదయం 11-53 వరకు. సంకష్టహర చతుర్థి, చంద్రోదయం రాత్రి 9-11 గంటలకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరైన అనంతరం సంస్థ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు అభివాదం

# లైడిటెక్టర్ పరీక్షకు సిద్ధమా?

జడ్జిల సమక్షంలోనే కూర్చుందాం.. మీడియా ముందే చర్చ పెడదాం.. డేట్, ప్లేస్, టైమ్ నువ్వే చెప్పు

నీ జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లోనా?.. జడ్జిల ముందా?.. తేల్చుకో.. సీఎం రేవంత్‌కు కేటీఆర్ సూటి సవాల్

- తప్పు అని తేలితే ఏ శిక్షకైనా సిద్ధమని వెల్లడి
- ఎన్నిసార్లైనా విచారణకు వస్తానని స్పష్టీకరణ
- న్యాయవ్యవస్థపై నమ్మకమున్నదని వ్యాఖ్య
- 8 గంటల పాటు ఈడీ విచారణ..
- సహకరించిన బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- ఫార్ములా ఈ-కార్ రేస్ పత్రాల సమర్పణ
- 40కి పైగా ఈడీ ప్రశ్నలకు సమాధానం

హైదరాబాద్, జనవరి 16 (నమస్తే తెలంగాణ): 'రేవంత్‌రెడ్డీ..జూబ్లీహిల్స్‌లోని నీ ప్యాలెస్‌లో అయినా సరే.. ఈడీ ఆఫీస్‌లో అయినా సరే.. న్యాయమూర్తి ఇంట్లోనైనా సరే.. ఎక్కడైనా నేను లైడిటెక్టర్ పరీక్షకు రెడీ. ఇద్దరం కూర్చుందాం. దొంగెవరో? దొరెవరో? తేలిపోతుంది. ఎవరి నిజాయితీ ఏందో రాష్ట్రం మొత్తం చూస్తుంది. డేట్, టైమ్, ప్లేస్ నువ్వే చెప్పు' అంటూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ బహిరంగంగా సవాల్ విసిరారు. ఫార్ములా ఈ-కార్ రేస్‌కు సంబంధించి గురువారం బషీర్‌బాగ్‌లోని కార్యాలయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారుల విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. ఉదయం 10.30 గంటలకు ఆయన ఈడీ › 2వ పేజీలో

## సుంకె ఇంటిపై దాడికి యత్నం

కాంగ్రెస్ కార్యకర్తల విఫలయత్నం.. వీధుల్లో వీరంగం

అడ్డుకున్న పోలీసులు.. బూరుగుపల్లిలో ఘటన

మాజీ ఎమ్మెల్యే ఇంటిపై దాడి దుర్మార్గం: కేటీఆర్ › 3

## గువ్వలపై కేసు నమోదు

ఆలయంలోకి వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు

భ్రమరాంబ ప్రభోత్సవం ఊరేగింపులో ఘటన › 3

## ఫిరాయింపుదార్లపై అనర్హతకు ఆదేశించండి

- ఆ శాసనసభ్యులపై చర్యలకు స్పీకర్ నిరాసక్తత
- ఫిర్యాదు చేసి 9 నెలలవుతున్నా స్పందన కరువు
- హైకోర్టు చెప్పి 6 నెలలైనా నోటీసులే ఇవ్వలేదు
- సుప్రీంకోర్టును ఆశ్రయించిన బీఆర్‌ఎస్ పార్టీ

హైదరాబాద్, జనవరి 16 (నమస్తే తెలంగాణ): పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని పోరాడుతున్న బీఆర్‌ఎస్ పార్టీ.. ఇప్పుడు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు గురువారం సుప్రీంకోర్టులో 'స్పెషల్ లీవ్ పిటిషన్'ను (ఎస్‌ఎల్పీ) దాఖలు చేసింది. గతంలో కేశం మేఘా చంద్ర కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా తన పిటిషన్‌లో బీఆర్‌ఎస్ ఉదహరించింది. ఈ కేసు తీర్పు సందర్భంగా ఇలాంటి కేసుల్లో స్పీకర్ మూడు నెలల్లోగా అనర్హత పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు పేర్కొన్నదని, ఈ తీర్పునకు అనుగుణంగా తెలంగాణ స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదని బీఆర్‌ఎస్ పేర్కొన్నది. ఫిరాయింపుల అంశంపై నాలుగు వారాల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకునేలా చొరవ చూపాలని సుప్రీంకోర్టును బీఆర్‌ఎస్ కోరింది. తమ పార్టీ బీఫాంపై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై గడిచిన ఏడాదికాలంగా వివిధ రూపాల్లో పోరాడుతున్న బీఆర్‌ఎస్ పార్టీ గతంలో హైకోర్టును ఆశ్రయించింది. తొలుత దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుపై చర్యలు తీసుకోవాలని హైకోర్టును ఆశ్రయించింది. ఫిరాయింపు › 3వ పేజీలో



# వాటా తేలుస్తాం!

## కృష్ణా నీటి కేటాయింపులపై విచారణ జరుపుతాం





- ముందుగా సెక్షన్-3పైనే వాదనలు వింటాం
- తేల్చిచెప్పిన బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్
- వచ్చే నెల 19 నుంచి 21 వరకు విచారణ
- ప్రాజెక్టులవారీ కేటాయింపులను తేల్చాలన్న ఏపీ వాదనను కొట్టిపారేసిన ట్రిబ్యునల్
- వాటాలు తేల్చడమే ప్రాధాన్యమని స్పష్టీకరణ
- ఫలించిన బీఆర్‌ఎస్ పదేండ్ల పోరాటం

కృష్ణా ట్రిబ్యునల్‌లో తెలంగాణ పంతం నెగ్గింది. పదేండ్ల బీఆర్‌ఎస్ పోరాటం ఫలించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు కలిపి గంపగుత్తగా చేసిన కేటాయింపుల్లో ముందుగా రాష్ట్రాల వాటా తేల్చేందుకు కృష్ణా నదీ జలవివాదాల పరిష్కార ట్రిబ్యునల్-2 (కేడబ్ల్యూడీటీ 2) అంగీకరించింది. 'కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధంగా దక్కాల్సిన వాటా రావాల్సిందే. తెలంగాణ, ఏపీకి కలిపి గంపగుత్తగా ఇచ్చిన కేటాయింపులను దామాషా ప్రకారం పంచడం వల్ల తెలంగాణకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నది..' పదేండ్ల పాటు కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా ట్రిబ్యునల్ ముందు వినిపించిన వాదన ఇది. అంతర్రాష్ట్ర జలవివాదాల చట్టం 1956లోని సెక్షన్-3 ప్రకారం ముందుగా రాష్ట్రాల వాటా తేల్చిన తర్వాతే.. ప్రాజెక్టుల వారీగా కేటాయింపులపై విచారణ జరపాలని కేసీఆర్ సర్కార్ డిమాండ్ చేసింది.

హైదరాబాద్, జనవరి 16 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వ పోరాటానికి ఫలితంగా.. అంతర్రాష్ట్ర నదీ జలాల వివాద చట్టంలోని సెక్షన్-3పై ముందుగా వాదనలు వింటామని బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ తేల్చిచెప్పింది. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. సెక్షన్-3పై వచ్చే నెల 19-21 వరకు వాదనలు వింటామని తెలిపింది. ఏపీ విభజన చట్టంలోని సెక్షన్- 89 ప్రకారం ముందుగా ప్రాజెక్టులవారీ కేటాయింపులను తేల్చాలన్న ఏపీ వాదనను ట్రిబ్యునల్ కొట్టిపారేసింది. బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన గంపగుత్త కేటాయింపుల్లో తెలంగాణ, ఏపీ వాటాలు తేల్చడమే తమకు ప్రాధాన్య అంశమని స్పష్టం చేసింది. ముందుగా రాష్ట్రాల వాటాలు తేలాకే ప్రాజెక్టులవారీ కేటాయింపులపై › 5వ పేజీలో

# రోజుకు 4 టీఎంసీలు

## గోదావరి నుంచి తరలించే కుతంత్రం





*ఏపీ ప్రభుత్వం చేపట్టిన గోదావరి బనకచర్ల ప్రాజెక్టు తెలంగాణకు ఘోర శాపంగా మారనుంది. కృష్ణా జలాల తరహాలోనే గోదావరి జలాలనూ చెరబట్టే కుతంత్రం ఇందులో దాగి ఉంది.*

వరద జలాల పేరిట గోదావరి-బనకచర్ల లింక్ ద్వారా గోదావరి జలాలను పెన్నా బేసిన్‌కు మళ్లించే కుట్రను అమలు చేస్తున్నది. అందులో భాగంగానే నిబంధనలన్నీ అతిక్రమిస్తూ పోలవరం ప్రాజెక్టు పనులను నిర్వహిస్తున్నది.

*రోజుకు ఒక టీఎంసీ మేరకు జలాలను తరలించేందుకు కాల్వలు తవ్వాల్సి ఉన్నా దాదాపు 4 టీఎంసీల సామర్థ్యంతో పనులు చేపట్టింది. పోలవరం డెడ్ స్టోరేజీ నుంచి కూడా జలాలను సీమాంధ్రకు తరలించే వ్యూహంతో ముందుకు సాగుతున్నది.*

అంతిమంగా ఇది బేసిన్‌లోని తెలంగాణకు తీరని నష్టాన్ని చేకూర్చనున్నది. ఏపీ కుట్రలను ముందునుంచే మాజీ సీఎం కేసీఆర్ పసిగట్టడంతో పాటు, అడుగడుగునా అడ్డుకున్నారు. కానీ ఇప్పుడు గోదావరి జలాలు మొత్తం బేసిన్ బయటకు తరలిపోయే ప్రమాదముంది.

*దీనిపై 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక కథనం..*

### బనకచర్ల వెనక ఆంధ్రప్రదేశ్ భారీ స్కెచ్

- పోలవరం కుడి, ఎడమ కాలువల ద్వారా గోదావరి జలాలను తరలించేలా పన్నాగం
- టీఏసీ నిబంధనలకు విరుద్ధంగా ప్రాజెక్టు నిర్మాణం
- అంతకంతకూ కాలువల సామర్థ్యం పెంపు
- మూడింతల అధిక సామర్థ్యంతో పనులు › 5
- వాటిపై ఎక్కడపడితే అక్కడ అదనపు లిఫ్టులు
- పక్కా స్కెచ్‌తోనే పెన్నాకు 'గోదావరి' మళ్లింపు


### ఎనిమిదో వేతన సంఘానికి పచ్చజెండా! › 7

ఉద్యోగులకు కేంద్రప్రభుత్వం శుభవార్త

శ్రీహరికోటలో మూడో లాంచ్‌ప్యాడ్ నిర్మాణానికీ క్యాబినెట్ ఆమోదముద్ర

### ఓఎంఆర్ పద్ధతిలో నీట్ యూజీ

ఒకే రోజు, ఒకే షిఫ్ట్‌లో పరీక్ష

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వెల్లడి › 7

విద్యార్థులపై ఒత్తిడి తగ్గే అవకాశం

### సైఫ్ అలీఖాన్‌కు కత్తిపోట్లు

ముంబైలోని ఇంట్లోకి చొరబడి దాడిచేసిన దుండగుడు





ప్రాణాపాయంలేదని వైద్యుల వెల్లడి › 7

### అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య › 5

మెదక్ జిల్లా కొడిపల్లిలో విషాదం




తెలంగాణ భవన్‌లో గురువారం మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, చిత్రంలో పార్టీ నేతలు జాజాల సురేందర్, విఠల్‌రావు, గొంగిడి సునీత

# పగలు కాంగ్రెస్, రాత్రి బీజేపీ

- రెండు పార్టీలతో ముఖ్యమంత్రి రేవంత్ బంధం
- మహారాష్ట్ర తరహాలో ఢిల్లీలోనూ అబద్ధాలు
- నాడు తెలంగాణ బలిదేవత అన్న రేవంత్‌రెడ్డి
- నేడు అదేనోటితో సోనియాగాంధీపై ప్రశంసలు
- రాహుల్ అపాయింట్‌మెంట్ కోసమే ఇదంతా..
- ఈడీని ప్రభావితం చేసేలా కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు
- కేటీఆర్ టార్గెట్‌గా కాంగ్రెస్, బీజేపీ నేతల మాటలు
- న్యాయవ్యవస్థపై మాకు పూర్తి నమ్మకం ఉన్నది
- బీఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 16 (నమస్తే తెలంగాణ) : మొదట్నుంచీ చెప్తున్నట్టే కాంగ్రెస్, బీజేపీ నేతల అసలు రంగు బయట పడుతున్నదని, కేటీఆర్‌ను టార్గెట్ చేసి రెండు పార్టీల నేతలు ఒకే రకంగా అరెస్టు చేయాలని మాట్లాడుతున్నారని మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ నేతలది అజబ్ ప్రేమ్‌కి గజబ్ కహానీ అని ఎద్దేవా చేశారు. కేటీఆర్‌పై ఏబీసీ అక్రమ కేసు బనాయించగానే కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు క్యూకట్టి మరీ కేటీఆర్‌ను అరెస్ట్ › 2వ పేజీలో

## ఇంజినీరింగ్ విద్యార్థినిపై లైంగికదాడి

- ప్రైవేట్ వసతిగృహంలో దారుణం
- ఒంటరిగా ఉన్న యువతిని చెరబట్టిన రియల్ ఎస్టేట్ వ్యాపారి కారు డ్రైవర్
- హాస్టల్ పైఅంతస్తులో దావత్ చేసుకొని మద్యం మత్తులో అఘాయిత్యం › 5
- ఇబ్రహీంపట్నం మండలంలో ఘటన

## హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

- బీదర్‌లో ఏటీఎం లూటీ చేసిన దొంగల ముఠా
- డబ్బు పెడ్తుండగా ఇద్దరు సెక్యూరిటీ గార్డుల కాల్చివేత
- 93 లక్షల నగదుతో హైదరాబాద్‌కు పరారీ
- రాయచూర్‌కు బస్సులో వెళ్లేందుకు యత్నం
- నగదు గుర్తించిన డ్రైవర్‌పై దుండగుల కాల్పులు
- తప్పించుకునేక్రమంలో అఫ్జల్‌గంజ్‌లో హైడ్రామా
- ఒకరిని వెంటాడి పట్టుకున్న పోలీసులు? › 5














# 12 మంది నక్సల్స్ ఎన్‌కౌంటర్

- ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో ఎదురుకాల్పులు
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం › 7
- అడవిని చుట్టుముట్టిన 1,500 మంది జవాన్లు

# ట్రిపుల్‌ఆర్ సౌత్‌పై గందరగోళం!



- రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై ఎన్‌హెచ్‌ఏఐ విస్మయం › 6
- వికసిత్ భారత్‌లో చేపడతామని చెప్పిన కేంద్రం
- అయినా డీపీఆర్ పేరుతో రాష్ట్ర సర్కారు హడావుడి